క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ: పట్టణంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏడీఈ ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండలో 11 కేవీ లైన్ పనులు జరుగుతున్న ప్రాంతాలైన అటవీ కార్యాలయ రోడ్డు, మిర్యాలగూడ రోడ్డు, శివాలయం ప్రాంతాల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్ర కోశాధికారిగా ముత్యంరాజు



శాలిగౌరారం: అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ రాష్ట్ర కోశాధికారిగా మండలంలోని ఊట్కూరు గ్రామానికి చెందిన రంగు ముత్యంరాజు నియమితులయ్యారు. ఈమేరకు సోమవారం ఆయన సాయంత్రం ఇక్కడ విలేకరులకు వెల్లడించారు. ముత్యంరాజు ప్రస్తుతం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. పలు సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున ముత్యంరాజును రాష్ట్ర కోశాధికారిగా నియమిస్తూ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ జాతీయ అధ్యక్షుడు అయ్యప్పదాస్ ఉత్తర్వులు జారీచేశారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కనగల్: మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం గ్రామ మాజీ సర్పంచులు దోటి నర్సింహ, బల్గూరి పద్మ ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అందుగుల వెంకటేశం, ఏమిరెడ్డి మాధవరెడ్డి, యర్రబెల్లి రాంరెడ్డి, మొండికత్తి యాదయ్య, రసమల్ల శ్రీను, సురేష్, నాగార్జున పాల్గొన్నారు.

రైతు భరోసా జమ చేయాలి

చండూరు : పెండింగ్‌లో ఉన్న రైతు రుణమాఫీ, రైతు భరోసా రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చండూరు మండల పరిధిలోని నెర్మట గ్రామంలో రైతు సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రైతు సంఘం నూతన అధ్యక్షుడిగా కొత్తపల్లి నరసింహ, మండల కార్యదర్శిగా ఈరటి వెంకటయ్యలను ఆయన ప్రకటించారు.

కరపత్రం విడుదల



కరపత్రం విడుదల చేస్తున్న నాయకులు

మునుగోడు: మండల కేంద్రంలో ఈ నెల 16న నిర్వహించనున్న డీవైఎఫ్ఐ 9వ మహాసభను విజయవంతం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి కోరారు. సోమవారం మునుగోడులోని సీపీఎం కార్యాలయంలో మహాసభ కరపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో బొడ్డుపల్లి నరేష్, శ్రావణ్, శివకృష్ణ, ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి



అండమ్మ (ఫైల్)

కనగల్ : శతాధిక వృద్ధురాలు మృతిచెందిన సంఘటన కనగల్ మండల పరిధిలోని శాబ్దుల్లాపురంలో ఆదివారం జరిగింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కేసాని అండమ్మ(100) కొంతకాలంగా అనారోగ్యానికి గురై మృతిచెందినట్లు పేర్కొన్నారు.

శివలీలకు అవార్డు



అవార్డు అందుకుంటున్న శివలీల

కనగల్ : మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకురాలు కంబాల శివలీల ఉమెన్ ఐకాన్ అవార్డు అందుకుంది. శివలీల చేస్తున్న సేవలను గుర్తించిన విస్డం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఆమనగండ్ల నాగరాజు, లయన్ పద్మావతి ఉమెన్స్ డే సందర్భంగా సోమవారం హన్మకొండలో శివలీలకు అవార్డు అందించారు.

స్వపరిపాలన దినోత్సవం



ఏపూరులో స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

చిట్యాల: మండలంలోని ఏపూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు సోమవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గరిషె అంజయ్య బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.కృష్ణ, బి.నమఃశివాయ, వై.సరిత, జి.అనసూయ తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు



గంగన్నపాలెం గ్రామంలోని క్రీడా ప్రాంగణం



తిప్పర్తి క్రీడా ప్రాంగణం మధ్యలో ఉన్న బండరాళ్లు

- గ్రామ శివారు, శ్మశానవాటికల్లో ఏర్పాటు
- ఆటలు ఆడేందుకు అనువుగా లేని మైదానాలు
- మరమ్మతులు చేయాలని కోరుతున్న క్రీడాకారులు

తిప్పర్తి : గ్రామీణ ప్రాంతాల్లో యువతకు క్రీడలపై ఆసక్తి పెంచేందుకు గత ప్రభుత్వం ప్రతి గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. 2022–23వ సంవత్సరంలో ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణానికి స్థలం కేటాయించింది. క్రీడా ప్రాంగణం లోపల వ్యాయామం చేయడానికి స్థలం, లాంగ్ జంప్ చేయడానికి అనువైన ప్రదేశం, వాలీబాల్ నెట్‌లను ఏర్పాటు చేసింది. తిప్పర్తి మండల వ్యాప్తంగా 26 గ్రామ పంచాయతీలకు గాను 23 గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. మిగిలిన మూడు గ్రామ పంచాయతీలు కాశివారిగూడెం, కంకణాలపల్లి, యాపలగూడెం గ్రామాల్లో స్థలం లేకపోవడం వల్ల క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయలేదు.

రూ.30వేల నుంచి రూ.40వేల వరకు..

ప్రతి గ్రామపంచాయతీకి రూ.30వేల నుంచి రూ.40వేలు వెచ్చించి గత ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. క్రీడా ప్రాంగణాల్లో క్రీడాకారులకు అవసరమైన ఆట వస్తువులు, వ్యాయామ సామగ్రిని ప్రభుత్వం గ్రామపంచాయతీలకు అందజేసింది. తిప్పర్తి మండలంలోని ఇండ్లూరు, పజ్జూరు, మామిడాల, సర్వారం, సిలార్‌మియాగూడెం గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లోనే క్రీడా ప్రాంగణాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

ఆసక్తి కనబర్చని క్రీడాకారులు

నాటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి. చాలావరకు గ్రామాల్లో ఊరి చివర, శ్మశానవాటికల్లో ఏర్పాటు చేయడంతో యువత ఎవరూ ఆ ప్రాంగణాల్లోకి వెళ్లడానికి ఆసక్తి కనబరచడం లేదు. దీంతో మండలంలోని అన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు వినియోగంలో లేకుండా పోయాయి. గంగన్నపాలెం గ్రామంలో శ్మశానవాటికలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడంతో అది నిరుపయోగంగా మారింది. తిప్పర్తి మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణం పెద్ద పెద్ద రాళ్లు ఉన్న స్థలంలో ఏర్పాటు చేశారు. దీంతో ఆ ప్రాంగణం ఆటలకు వీల్లేకుండా పోయింది. ఇకనైనా ప్రభుత్వం స్పందించి క్రీడా ప్రాంగణాలకు మరమ్మతులు చేయాలని మండలంలోని క్రీడాకారులు కోరుతున్నారు.

వసతులు లేవు



తిప్పర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణంలో ఎలాంటి వసతులు లేవు. అక్కడ వ్యాయామం చేయడానికి కూడా వీలు లేదు క్రీడా ప్రాంగణం నిండా కంపచెట్లు, పెద్ద గుండ్ల రాళ్లు ఉన్నాయి. యువత ఆటల ఆడడానికి వీల్లేకుండా ఉంది. క్రీడా ప్రాంగణాన్ని పునరుద్ధరించి ఆటలు ఆడుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

–యూసుఫ్ బాబా, హ్యాండ్‌బాల్ జాతీయ క్రీడాకారుడు, తిప్పర్తి

క్రీడా ప్రాంగణాలకు మరమ్మతులు చేస్తాం

తిప్పర్తి మండలంలో 26 గ్రామ పంచాయతీలకు గాను మూడు పంచాయతీల్లో స్థలం లేక క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయలేదు. కొన్ని గ్రామాల్లో పాఠశాలల్లోనే ఏర్పాటు చేశాం. మిగిలిన క్రీడా ప్రాంగణాలకు మరమ్మతులు చేసి, అన్ని వసతులు కల్పించి క్రీడాకారులు ఆటలు ఆడుకునేలా చర్యలు చేపడతాం.

–జానయ్య, ఎంపీఓ, తిప్పర్తి

సావిత్రీబాయి పూలేకు ఘన నివాళి



నల్లగొండ టౌన్: సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చక్రహరి రామరాజు



నకిరేకల్ : సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్: సావిత్రీబాయి పూలే వర్ధంతిని సోమవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నల్లగొండలో నిర్వహించారు. స్థానిక గడియారం సెంటర్‌లోని పూలే విగ్రహం వద్ద సావిత్రీబాయి చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ, కాసోజు విశ్వనాథం, నల్లా సోమమల్లయ్య, శంకర్ ముదిరాజ్, నకిరెకంటి కాశయ్యగౌడ్, చిక్కుల్ల రాములు, కోటప్ప, గోలి విజయ్, ఆదినారాయణ, చొల్లేటి రమేష్, సాయిబాబా, చొల్లేటి ప్రభాకర్, గీత, లాలయ్య, పాలడుగు నాగార్జున, దామోదర్, నాగిల్ల మురళి, రణదేవ్, సత్యనారాయణ, యాదయ్య, రమ్యసుధ, భాస్కర్, దుర్గయ్య, వెంకటస్వామి పాల్గొన్నారు.

నకిరేకల్ : బహుజన మహాసభ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని సోమవారం సావిత్రీబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. మెయిన్ సెంటర్‌లో సావిత్రీబాయి చిత్రపటానికి బహుజన మహాసభ జిల్లా అధ్యక్షుడు చెట్టిపల్లి కాశీరాం పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ వేదిక రాష్ట్ర కన్వీనర్ గూడూరు జానకిరాం రెడ్డి, యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తిరుగుడు రవి, నాయకులు బొల్లికొండ లింగయ్య, గజ్జి రవి, సాదుల నర్సయ్య, పుణ్యమూర్తి లింగయ్య, శ్వేత, గూడురు సంధ్యారాణి, వెంకటాద్రి, మేడిపల్లి సైదులు, తిరుపతయ్య, శేఖర్, సోమయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

చిట్యాల: మున్సిపాలిటీలోని పదో వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం బీజేపీ నాయకులు, ఆ వార్డు ప్రజలు మున్సిపల్ కమిషనర్ వీరేందర్‌కు వినతి పత్రం అందజేశారు. వార్డులో ప్రతి రోజూ నీటి సరఫరా చేయాలని, డ్రైనేజీలు నిర్మించాలని, ఈగలు, దోమల నివారణకు మందులు చల్లించాలని కమిషనర్‌ను కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు చికిలంమెట్ల అశోక్, మున్సిపాలిటీ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్, కన్నెబోయిన మహాలింగం, జయారపు రామకృష్ణ, పల్లె వెంకన్నగౌడ్, పాపని వాసుదేవ్, మధుసూదన్‌రెడ్డి, కృష్ణవేణి, అరుణ, పద్మ, జ్యోతి, లక్ష్మీ, వాసవి, మమత పాల్గొన్నారు.

క్రమం తప్పకుండా రుణం చెల్లించిన సంఘాలకు రాయితీ

మర్రిగూడ : క్రమం తప్పకుండా రుణాలు చెల్లించిన సంఘాలకు ప్రభుత్వ రాయితీలు అందుతాయని ఏపీఎం అద్దంకి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం లెంకలపల్లి గ్రామంలో సీసీలతో కలిసి స్త్రీనిధి, బ్యాంక్ లింకేజీ, సీఐఎఫ్ రుణాల మొండి బకాయిలను వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మొండి బకాయిల వసూళ్లు చేస్తున్నట్లు తెలిపారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం



నార్కట్‌పల్లి : వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్‌పల్లి : మండలంలోని ఏపీ లింగోటంలో సోమవారం పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన వాటర్ ప్లాంటును ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, బండ సాగర్ రెడ్డి, వడ్డె భూపాల్‌రెడ్డి, సట్టు సత్తయ్య, జెర్రిపోతుల భరత్, గాయం శ్యాంసుందర్‌రెడ్డి, పశుపతి, ఐలయ్య, ఆంజనేయులు, యాదగిరి, లింగయ్య, రాం గోపాల్ రెడ్డి, రాములు, సైదులు తదితరులున్నారు.

ఎమ్మెల్యేకు వినతి

నకిరేకల్ : చేయూత, ఆసరా పెన్షన్ల చెల్లింపునకు నకిరేకల్ పట్టణంలో అదనపు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ పలువురు పెన్షన్‌దారులు సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతి పత్రం అందజేశారు. పట్టణంలో దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, కల్లు గీత కార్మికులు సుమారు 3 వేల మందిపైనే పెన్షన్ కోసం ప్రతినెలా మార్కెట్ రోడ్డులో ఉన్న పోస్టాఫీస్ వద్ద గంటల తరబడి నిరీక్షిస్తు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పట్టణంలో తాటికల్ రోడ్డు, చీమలగడ్డ, మున్సిపాలిటీ కార్యలయం వద్ద అదనపు చెల్లింపు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో వంటెపాక అంబేద్కర్, పోడిచెట్టి దొడ్డయ్య, కొడదల కరుణాకర్, అనంతరాములు ఉన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

మర్రిగూడ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలి, గాంధీ /జ్ఞాన్ ప్రతిష్ఠాన్, యూనివర్సల్ లెర్నర్స్ రిసోర్స్ ఫౌండేషన్ సౌజన్యంతో మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జి.చినముసయ్య, ఎంఈఓ బిట్టు శ్రీను.. మహిళా ఉపాధ్యాయులను సన్మానించి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కళా శ్రీనివాస్, శారద, మాలతి, ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, రాధిక, రాఘవేంద్ర, ఉదావత్ లచ్చిరాం, పాల్వాయి వెంకట్‌రెడ్డి, మాస బాలరాజు, నాగవరం శ్రీనివాస్‌రావు, కృష్ణయ్య, శ్రీశైలం, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ పునః ప్రతిష్ఠాపన వేడుకలు



పూజలు చేస్తున్న భక్తులు

రామగిరి (నల్లగొండ): నల్లగొండలోని శ్రీనివాస నగర్ కాలనీ (రామగిరి)లో సోమవారం శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ, విగ్రహ పునః ప్రతిష్ఠాపన వేడుకలు వైభవంగా నిర్వహించారు. అర్చకులు పరాంకుశం మురళీకృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తి, సీతాకుమారిల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో ఆలయ కమిటీ అధ్యక్షుడు మామిడాల హనుమంతు, కార్యదర్శి కాటమయ్య, కోశాధికారి పబ్బతి యాదయ్య, వేణుగోపాల్ రెడ్డి కవిత, రాజేష్, శ్రీనివాస్, చారి, సాగర్, భక్తులు పాల్గొన్నారు.

భవాని శంకరస్వామి ఉత్సవాలు

కనగల్ : మండల పరిధిలోని రేగట్టె గ్రామంలో శ్రీ భవాని శంకరస్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం ఉదయం మహాయజ్ఞం అనంతరం గ్రామంలో రథోత్సవం కనులపండువగా నిర్వహించారు. మంగళవారం అగ్నిగుండాలు, గ్రామ కళాకారులతో భాగవత వీధి నాటకాలు వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వేడుకల్లో చంద్రమౌళి, అంజయ్య, కర్నాటి శ్రీనివాస్, భారత వెంకటేశం, కడారి కృష్ణయ్య, ఎర్రోల్ల సంజీవ, వెంకటేశం, కొప్పుల సత్యనారాయణ, ఎర్రోల్ల యల్లయ్య, రావుల వెంకన్న, కారింగు రమేష్, సతీష్‌గౌడ్, వెంకన్న, నాగరాజు, శ్రీను, సంతోష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం చెల్లించాలి

చండూరు : ఎండిన వరి పంట పొలాలకు ప్రభుత్వం ఒక ఎకరానికి రూ.30 వేలు నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నెర్మట గ్రామ రెవెన్యూ పరిధిలో ఎండిన వరి పంట పొలాలను రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ నీళ్లు లేక వరి, మిరప పంటలు దెబ్బతిన్నాయన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, రైతులు జెర్రిపోతుల ధనంజయ, ఈరటి వెంకటయ్య, నరసింహ, రాములమ్మ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రికి వెళ్లి వస్తుండగా..

- గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఆటో బోల్తా
- వృద్ధురాలు మృతి
- మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

నకిరేకల్: ఆటోలో ఆస్పత్రికి వెళ్తొస్తుండగా గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి ఢీకొట్టడంతో ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వృద్ధురాలు మృతిచెందగా.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన నకిరేకల్ మండలం నెల్లిబండ గ్రామ శివారులో ఆదివారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శాలిగౌరారం మండలం అడ్లూరు గ్రామానికి చెందిన రేవల్లె రాంబాబు కుమారుడు రేవంత్ గత 10రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. కుమారుడికి చికిత్స చేయించేందుకు రాంబాబు తన ఆటోలోనే భార్య పద్మ, తల్లి లక్ష్మమ్మ(65)తో కలిసి ఆదివారం సాయంత్రం నకిరేకల్ ఏరియా ఆస్పత్రికి తీసుకొచ్చాడు. చికిత్స అనంతరం వారంతా కలిసి రాత్రి అడ్లూరుకు బయల్దేరారు. మార్గమధ్యలో నకిరేకల్ మండలం నెల్లిబండ గ్రామ శివారులో 365వ నంబర్ జాతీయ రహదారిపై వెనుక నుంచి గుర్తుతెలియని వావనం వచ్చి ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న రాంబాబు తల్లి లక్ష్మమ్మ(65) తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతిచెందింది. రాంబాబు, పద్మ, రేవంత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానికులు నల్లగొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. రాంబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్, హెడ్‌కానిస్టేబుల్ భాస్కర్ తెలిపారు.

విద్యార్థినులు చదువులో ముందుండాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ: విద్యార్థినులు చదువులో ముందుండి ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఎస్‌బీఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులకు సైకిళ్ల అందజేసే కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. ఎస్‌బీఐ వారు విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ఆర్పీరోడ్డు, బోయవాడ, రామగిరి బాలికల ఉన్నత పాఠశాలల విద్యార్థినులకు సైకిళ్లు అందజేశారు. అదేవిధంగా స్వయం ఉపాధి కోసం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న నకిరేకల్‌కు చెందిన సరితకు పేపర్ ప్లేట్ల యూనిట్ ఏర్పాటుకు రూ.లక్షా 90 వేలు పీఎంఈజీపీ కింద అందించారు. అయిటిపాముల బ్యాంకు ద్వారా వెంకన్న, మణెమ్మ అనే ఇద్దరు రైతులకు రూ.50 లక్షల విలువ చేసే రెండు హార్వెస్టర్లను అందజేశారు. అయిటిపాముల బ్యాంకు ద్వారా 8 స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద రూ.కోటి 50 లక్షల రూపాయల విలువైన చెక్కులు, బీసీ బాలికల, మైనార్టీ హాస్టల్ విద్యార్థినులకు శానిటరీ నాప్కిన్ ఇన్సినేటర్లను అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ డీజీఎం వినోద్ కుమార్ సిన్హా, రీజినల్ మేనేజర్ అలీముద్దీన్, చీఫ్ మేనేజర్ ఆంజనేయులు, జిల్లా ఎల్డీఎం శ్రామిక్, ఏపీడీ శారద, ఎంఈఓ అరుంధతి పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ధర్నా



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సాధన కమిటీ సభ్యులు

రామగిరి (నల్లగొండ): డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులకు వెంటనే ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సాధన కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య భవన్ నుంచి నల్లగొండ తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017లో అప్పటి ప్రభుత్వం ఇళ్లు లేని పేదల కోసం 552 డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం ప్రారంభించిందన్నారు. లాటరీ పద్ధతిలో 552 లబ్ధిదారులను గుర్తించినప్పటికీ వారికి ఇప్పటి వరకు ఇళ్లను స్వాధీనం చేయలేదన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్నవారి వద్దకు తహసీల్దార్ శ్రీనివాస్ వచ్చి కలెక్టర్‌తో మాట్లాడి 15వ తేదీ వరకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో వారు ధర్నా విరమించారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, అవుట రవీందర్, తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, దండెంపల్లి సరోజ, కోట్ల అశోక్ రెడ్డి, గాదె నరసింహ, ఊటుకూరు మధుసూదన్‌రెడ్డి, పాక లింగయ్యలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సీపీఎం ఇంటింటి సర్వే



నకిరేకల్ : చందుపట్లలో సర్వేలో పాల్గొన్న సీపీఎం నాయకులు

రామగిరి (నల్లగొండ): అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని సీపీఎం మండల నాయకులు పోలే సత్యనారాయణ, బొల్లోజు భారతమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో సీపీఎం పోరుబాటలో భాగంగా నిర్వహించిన సర్వేలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో చేకూరి వరమ్మ, బండారి సత్తెమ్మ, చేకూరి మదనమ్మ, బొల్లోజు శేషాచారి, మర్రి సైదమ్మ, సునీత, వాణి పాల్గొన్నారు.

చందుపట్లలో సీపీఎం సర్వే

నకిరేకల్ : ప్రజా సమస్యలపై ప్రజా పోరు కార్యక్రమంలో భాగంగా సీపీఎం నాయకులు నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలో సోమవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మర్రి వెంటకయ్య, సీపీఎం మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, పట్టణ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు, నాయకులు జిల్లా ఉపేందర్, షాబాద్ భిక్షంరెడ్డి, జిల్లా రాములు, గంట అంజయ్య, జిల్లా శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

మూసీ కుడి కాల్వపై లిఫ్ట్ ఏర్పాటు చేయాలి

కేతేపల్లి: మూసీ కుడి ప్రధాన కాల్వపై లిఫ్ట్ ఏర్పాటు చేసి నాన్ ఆయకట్టు గ్రామాల్లోని చెరువులు, కుంటలను నీటితో నింపాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని కొండకిందిగూడెం గ్రామంలో సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ కుడి కాల్వలకు పైభాగంలో ఉన్న గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో నీరు ఇంకిపోయి భూగర్భ జలాలు అడుగంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, వంగూరి వెంకన్న, అల్లి ప్రభాకర్, కేశవులు, మల్లయ్య, శ్రీను పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

నార్కట్‌పల్లి : ప్రభుత్వ భూముల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి పేదలకు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంతో పాటు తొండల్‌వాయిలో పోరు బాట సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్కట్‌పల్లిలో అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బయన్న, శంకర్, ఐలయ్య, రవి, సైదులు, రఘు, నాగరాజు, లెనిన్ తదితరులున్నారు.

రేషన్ డీలర్ల లాంగ్ లీవ్ చెల్లదు



రాంరెడ్డిపల్లిలో రేషన్ దుకాణాన్ని పరిశీలిస్తున్న డీటీ రఘునందన్

మర్రిగూడ : రేషన్ డీలర్లు లాంగ్ లీవ్‌లో ఉండడానికి నిబంధనలు అంగీకరించవని పౌరసరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ మాచన రఘునందర్ అన్నారు. సోమవారం మర్రిగూడతోపాటు రాంరెడ్డిపల్లి గ్రామంలో పలు రేషన్ దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీలర్లకు కొన్ని రోజుల వరకు మాత్రమే సెలవులు మంజూరయ్యే అవకాశం ఉంటుందన్నారు. మండలంలోని కొన్ని దుకాణాలకు రేషన్ స్టాక్ ఇంకా చేరకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి నెలా 5లోపు స్టాక్ దుకాణాలకు చేరాలని సూచించారు. ఆయన వెంట ఆర్ఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.

దుస్తుల పంపిణీ

నార్కట్‌పల్లి : మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ముప్పిడి ఇస్తారి–పిచ్చమ్మ జ్ఞాపకార్థం వారి దత్తత పుత్రిక చింతకింది పుష్పలత–లింగయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం వంద మంది నిరుపేదలకు దుస్తులు, టిఫిన్ బాక్స్‌లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు దైద నాగరాజు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

మిర్యాలగూడ టౌన్ : ది తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని హౌసింగ్‌బోర్డులోని క్లీయో స్పోర్ట్స్‌లో జరుగుతున్న జిల్లా స్థాయి టీ–20 లీగ్ కమ్ నాకౌట్ పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కంచర్ల శ్రీకాంత్‌రెడ్డి, సంజీవరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, ప్రభాత్ శర్మలు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు.

రుణమాఫీపై హర్షం

చండూరు : సీఎం రేవంత్‌రెడ్డి చేనేత కార్మికులకు రూ.లక్ష రుణమాఫీ చేస్తూ జీఓ విడుదల చేయడం సంతోషకరమని పద్మశాలి సంఘం చండూరు పట్టణ అధ్యక్షుడు గుర్రం భిక్షమయ్య అన్నారు. సోమవారం కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక మార్కండేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన కృతజ్ఞత సమావేశంలో ఆయన మాట్లాడారు. గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ పద్మశాలీయుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.లక్ష విరాళం ఇస్తానని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, గౌరవ సలహాదారుడు కోడి గిరిబాబు, జూలూరు వెంకటేశం, ధర్మేందర్, ఉభయ ఆలయాల చైర్మన్ రావిరాల నగేష్, గంజి శ్రీనివాసులు, చిట్టిప్రోలు వెంకటేశం, మల్లేష్, జనార్దన్, సంగెపు శ్రీనివాసులు, ఆంజనేయులు, సీపీఎస్ ఫౌండర్ చైర్మన్ రాపోలు ప్రభాకర్, చైర్మన్ చెరుపల్లి కృష్ణ పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత



పరీక్ష సామగ్రితో విద్యార్థులు

కట్టంగూర్ : మండలంలోని చెర్వుఅన్నారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు సోమవారం లయన్స్ క్లబ్ డైమండ్ నల్లగొండ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జిల్లా అధ్యక్షుడు బీరం మోహన్‌రెడ్డి, హెచ్ఎం, ఉపాధ్యాయులు రాంమోహన్‌రెడ్డి, శ్రీనివాస్, కోటిలింగం, నరహరి, నాగేష్, సంపత్‌కుమార్, లింగయ్య లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.